మినీకథ

# సిటీ జనుడు

శ్రీరాం ఒక మధ్యతరగతి కుటుంబీకుడు. పూర్ ఎన్జీవో. చాలీచాలని జీతంతో బతుకు వెళ్ళదీస్తున్నాడు.

ఆ నెల డి.ఎ. పెరిగింది. ఎరియర్స్ రెండు నెలలవి కూడా ఇచ్చారు.

అన్ని నోట్లు చూసేసరికి శ్రీరాంకి కళ్ళు తిరిగినట్టైంది. అబ్బ మనం ఊరికే తిడుతూ వుంటాముగానీ ఈ ప్రభుత్వం ఎంత మంచిదో, పాపం మనబోటివాళ్ల సమస్యలు వాళ్ళు కాకపోతే మరెవరు పట్టించుకుంటున్నారు. ఇంచక్కా ఈ పెరిగిన జీతంతో కిరాణా కొట్లో ఖాతా ఎత్తెయ్యాలి. పిల్లలకి బట్టలు–అన్నట్టు పోయినేడు కొన్న మ్యాలు బ్యాగులు– పాపం వెరివెధవలు– కొనిపెట్టాలి.

చుచ్చుచ్చుచ్చు శ్రీమతి సంగతి మరిచేపోయా– రేపే అందరినీ వెంటబెట్టుకు వెళ్ళి ఎవరిక్కావలసినవి వారికి కొనివ్వాలి.

అన్నట్టు టైపు– శ్రీమతిని టైపులో చేర్పిస్తే– లోయరూ హయ్యరూ– అదే చేత్తో షార్ట్‌హ్యాండూ నేర్పించితే– ఏదైనా ప్రైవేట్ ఫర్మ్‌లో జాబ్ దొరుకుతుంది. ఏదో వేణ్ణీళ్ళకి చన్నీళ్ళు.

ఇహ లాభం లేను. తను కూడా కంప్యూటర్ నేర్చుకోవాలి. లేకపోతే ఇంతే.

శ్రీరాం సంతోషంగా ఇంటికివచ్చాడు. వస్తూ వస్తూ శ్రీమతికి మల్లెపూల దండ, ఆనవాయితీ ప్రకారం స్వీట్ పాకెట్టు తెచ్చాడు. ఆ రోజు చాలా ఆనందంగా గడిచిపోయింది.

మర్నాడు తెల్లవారుతూనే ఇల్లుగలాయన వచ్చాడు. అద్దె మరో పాతిక రూపాయలు పెంచామన్నాడు. పోయినెలే కదా పెంచింది అన్నాడు శ్రీరాం. ఆస్తిపన్ను, నీటిపన్ను అన్నీ పెరిగాయి కదా అన్నాడు ఇంటాయన. శ్రీరాం ఏదో చెప్పబోయాడు. ఇష్టముండే వుండండి, లేకపోతే ఇల్లు ఖాళీ చేయమన్నాడు ఇంటి యజమాని. శ్రీరాం పెరిగిన అద్దె కూడా చెల్లించి అతన్ని పంపించి ఇంటి తలుపు వేసుకుంటుంటే పాలామె వచ్చింది.

ఈ నెలనుంచి పాల ధర లీటర్‌కి రెండు రూపాయలు ఎక్కువివ్వాలంది. ఎందుకంటే మాకు గడవక్క లేదా అంది.

"ఏమండోయి"

పేపరు చూస్తున్న శ్రీరాం తలెత్తి చూశాడు.

"మీకీ సంగతి తెలుసా?"

"ఏమిటీ?"

"టొమాటోలు పావుకిలో నాలుగు రూపాయలు."

"ఊ.."

"బంగాళాదుంపలు పావుకిలో అయిదు రూపాయలు."

"ఆహా.."

"వెధవది ఈ చిన్న కరివేపాకు కట్ట రూపాయి"

"అయితే ఏంటీ?"

"ఏంటి ఏవిటండీ నా మొహం. అన్నీ పెరిగాయి. నా ఎలవెన్సు పెంచరా ఏమిటి?"

"ఎలువెన్సా? ఎలవెన్స్ ఏమిటీ?"

"అదేనండీ రోజువారీ ఖర్చులకి"

"సరేలే."

"సరే ఏంటి ఇవ్వట్లుంచే... మార్కెట్కెళ్ళాలి... రానీండి"

శ్రీరాం జేబులోంచి పర్సు తీసి ఇచ్చాడు.

తీర్చాల్సిన అప్పులన్నీ తీర్చేశాడు. ఇవ్వాల్సినవన్నీ ఇచ్చేశాడు.

రాత్రి పదైంది. శ్రీమతిగారు నిద్రకి ఉపక్రమించింది. పిల్లలు ఎప్పుడో నిద్రపోయారు. జమాఖర్చులు లెక్కచూసుకున్నాడు. ఏముంది! సున్నకి సున్న– హళ్ళికి హళ్ళి.

శ్రీరాంకి నోట మాట రాలేదు.

–బి.వి. సుబ్బారావు


శక్తివంతంగానూ, కార్యసాధనతోనూ
మీరు ఎల్లప్పుడూ కోరుకునే రీతిలో
మగాడిగా వుండడము ఎలా ?




CREAM FOR
EXTERNAL USE ONLY

**SAAGER**
CAPSULES & CREAM
**HERBAL (SIDDHA) MEDICINE**

● అత్యంత పరిణామము ● నరాలలో శక్తి మరియు యవ్వనాన్ని ప్రసరిస్తుంది /వుంచుతుంది ● మనసుకి హాయినిచ్చి సామాన్యమయిన (General) ఔషధం లాంటి కార్యాన్ని చేస్తుంది ● చక్కెరి కాయిలా/బ్లడ్ ప్రెజర్ రోగానికి ఎలాంటి భయమూ లేక తీసుకోవచ్చు తీసుకొనే విధానము : దినానికి 1 లేక 2 మాత్రలు (పాలులో తీసుకోవచ్చు) 3 నుంచి 4 వారాల వరకు

mothi Pharma Pvt. Ltd.
703, Poonamallee High Road, Aminjikarai, Chennai - 600 029. Ph & Fax : 614780

**Available at all medical & Ayurvedic Shops**

Super Stockists : **Tamilnadu**-Oscar Pharmaceuticals Chennai. Ph:561569, ● **Kerala**-Sun Medicos, Palakkad. Ph:521369 ● **Andhra Pradesh**-Shanthi Pharmaceuticals, Nellore.Ph:25849. ● **Karnataka**-Siddharth Corporation, Bangalore. Ph:2269054 ● **Maharashtra**-Navaratna Pharmaceuticals, Sangli. Ph:74697. ● **Uttar Pradesh**-Honey Pharmaceuticals, **Agra**. Ph:pp-50833 ● **Madhya Pradesh** : Radha Pharmacy, Gwalior Ph : 427358